జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 16 ఏప్రిల్ 2026 పేజీలు : 14






2 లో..

## కారులో చిక్కుకొని ఊపిరాడక చిన్నారి మృతి

# తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యులు బాలు నాయక్

గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు తెలంగాణ మోడల్ స్కూళ్లు

జిల్లా కలెక్టర్.బి చంద్రశేఖర్




బుధవారం జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.

2 లో..

## పోలీస్ స్టేషన్‌కు చేరిన ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష ప్రశ్నాపత్రాలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ):

ఈనెల 20వ తారీకు నుంచి ప్రారంభం కానున్న టాస్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి మరియు ఇంటర్ ప్రశ్నాపత్రాలు గురువారం మిర్యాలగూడ చేరుకున్నాయి. వాటిని టౌన్ టు పోలీస్ స్టేషన్ నందు పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య , నెహ్రూ ల ఆధ్వర్యంలో చీఫ్ సూపర్డెంట్ మరియు డిపార్ట్మెంటల్ అధికారుల



సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు తాళం వేసి సీలువేశారు. ఈకార్యక్రమంలో చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంటల్ అధికారులు ఏలేటి వినోద్ కుమార్, బండ వెంకటరెడ్డి, అశోక్ కుమార్, కృష్ణ కాంత్, వెంకన్న, అమరేందర్ రెడ్డి, కర్నాటి శ్రీనివాస్, బొడ్డు సైదులు, నాగయ్య పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత..

పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడవచ్చు

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

2 లో..



## డా: ధైద నాగరాజు కీ దళితరత్న అవార్డు పురస్కారం

నార్కట్ పల్లి, ఏప్రిల్ 15( ప్రజా జ్యోతి భారత రాజ్యాగం నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్బంగా హైదరాబాద్ రవిద్ర భారతిలో జయంతి ఉత్సవాలు నిర్వహించిన ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు తెలంగాణ రాష్టం శ్రీ అడ్లురి లక్ష్మణ్ కూమర్ జయంతి ఉత్సవాలు చేర్మెన్ దోమ్మటి సుదర్శన్ బాబు,రాష్టంలో వివిధ సేవ రంగాలలో కృషి చేసిన వారికి దళిత రత్న అవార్డు అందజేశారు అందులో భాగంగా నార్కట్ పల్లి మండలానికి చెందిన డా ధైద నాగరాజు మనం స్వచ్చంద సంస్థ ద్వారా 500 రోజులకి పైగా నిత్యం నిరుపేదల ఆకలి తీర్చినందుకు, ఆపదలో ఉన్నవారికి రక్తం అందిచటం, మన ఓటును అమ్ముకోవద్దు ఫ్లక్ కార్డ్ ప్రదర్శనలు ఇంకా పలు రకాల సేవలు అందించినందుకు జాతి గర్వించదగ్గ సేవలు చేసినందుకు డా ధైద నాగరాజు కీ దళితరత్న అవార్డు ప్రదానం చేయడం చాలా సంతోషకరం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాలు వైస్ చైర్మన్ గంట సుదర్శన్, రోజరాణి మరియు కురుపాటి జగదీష్ పాల్గొన్నారు.



# కారులో చిక్కుకొని ఊపిరాడక చిన్నారి మృతి

### పరామర్శించిన సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్

**నార్కట్ పల్లి, ఏప్రిల్ 15 ( ప్రజా జ్యోతి )**

: కారులో చిక్కుకొని ఓ చిన్నారి మృతి చెందిన హృదయ విచారక సంఘటన నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్పల్లి లోని బీసీ కాలనీకి చెందిన పేర్న సతీష్ గాయత్రి దంపతులకు శరణ్య (5), భాను సంతానం చిన్నారి తాత నాన్నమ్మలు 30 లకు గతం నార్కట్పల్లి కి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. సతీష్ కొంతకాలంగా స్థానికంగా లేడీస్ హాస్టల్ నడుపుతున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం ఉదయం హైదరాబాదులోని ఆస్పత్రికి వెళ్లారు. తాత నాయనమ్మ అన్న ఇంట్లోనే ఉన్నారు. చిన్నారిప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతి చదువుతోంది. సెలవు రోజు కావడంతో ఇంటి ఎదురుగా ఉన్న కార్లో ఆడుకోవడానికి వెళ్ళింది. ఆ కారుకు మూడు వైపులా లాకులు ఉన్నాయి. డ్రైవర్ పక్కన ఉన్న డోర్ కి కొంత కాలంగా లాక్ పడలేదు. దీని ద్వారా కారు లోపలికి వెళ్ళిన చిన్నారి వెనుక సీటులో కూర్చుని ఆడుకుంటుంది. తరువాత కారు డోర్ తీయడం రాక అపస్మరక స్థితిలోకి జారుకుంది. ఉదయం నుంచి కుటుంబ సభ్యులు వెతికిన చిన్నారి ఆచూకీ లభించలేదు. కారు వద్ద చిన్నారి చెప్పులు ఉండడంతో కారు యజమాని వెళ్లి చూడగా



అపస్మార్క స్థితిలో కనిపించింది. కుటుంబ సభ్యులు నార్కట్పల్లి శివారులోని కామినేని ఆసుపత్రికి తరలించగా అప్పటికే వైద్యులు నిర్ధారించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవ పరీక్ష నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించినట్లుఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్. నార్కట్పల్లి బీసీ కాలనీలో ఆడుకుంటూ ఇంటి ముందున్న కారులోకి వెళ్లి నా చిన్నారి చరణ్య (5) ఊపిరాడక స్పృహ కోల్పోయింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కార్ డోర్ ని తెరచి ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే పాపం మృతి చెందినట్లునిర్ధారించారు. ఈ విషాద ఘటనపై స్పందించిన సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యులు బాలు నాయక్

### గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు తెలంగాణ మోడల్ స్కూళ్లు

### జిల్లా కలెక్టర్.బి చంద్రశేఖర్





**నల్గొండ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

బుధవారం జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని



పరిశీలించారు. ప్రీ-ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు విద్యను అందించే విధంగా ఆధునిక సదుపాయాలతో తెలంగాణ మోడల్ స్కూల్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఉన్నత పాఠశాల లే-అవుట్ ప్రకారం తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటుకు స్థలం అనుకూలంగా ఉందని కలెక్టర్ అన్నారు. ఈ మోడల్ స్కూల్ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు ఒకే చోట ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందుబాటులో ఉంటుందని చెప్పారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని డైనింగ్ హాల్, కిచెన్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు, మూత్రశాలలు (టాయిలెట్లు), బాత్రూములు, విశాలమైన ఆట స్థలం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థుల రవాణా కోసం బస్సుల సదుపాయం కల్పించబడుతుందని, నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ సౌకర్యాలను వినియోగించుకోవచ్చని చెప్పారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో పార్వతి, పాఠశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత..

### పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

### నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడవచ్చు

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమం మూడవ రోజు పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ సి బిఎస్ ఈ) లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను వివరించారు. చిన్న వయస్సులోనే రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని వాటిని కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ



మాట్లాడుతూ..విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలలో నల్లగొండ జిల్లాలో ప్రతి సంవత్సరం ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం ద్వారా కుటుంబ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించవచ్చని అన్నారు. అలాగే విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించడం ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం స్కూల్‌కు వెళ్లే సమయంలో ఇరుపక్కల చూసుకొని జాగ్రత్తగా దాటడం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం కారులో ప్రయాణించే సమయంలో సీట్‌బెల్ట్ వినియోగించడం స్కూల్ బస్సులో ఎక్కడం, దిగడం సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై సందేశం ఇచ్చే విధంగా మునుగోడు క్రాస్ రోడ్డులో హ్యూమన్ చైన్



నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలనే లక్ష్యాన్ని వెల్లడించారు. రోడ్డు భద్రత నియమాలను పైన మరియు తల్లితండ్రులకు హెల్మెట్ పైన అవగాహన కల్పిస్తూ లేఖలు రాసిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ గారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై లు గోపాల్ రావు, సతీష్,ఇతర పోలీస్ అధికారులు, స్కూల్ ప్రిన్సిపాల్ బాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాల్గొన్నారు.



# పవిత్ర మక్కా యాత్రకు వెళు తున్న యాత్రికులకు జలీల్ పుర మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



భువనగిరి,ఏప్రిల్ 15

(ప్రజాజ్యోతి),భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర మజీద్ కమిటీ,ఆధ్వర్యంలో పవిత్ర మక్కా,యాత్రకు వెళుతున్న యాత్రికులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు,ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ మక్కా యాత్రకు వెళుతున్న యాత్రికులకు వారు చేసే ప్రార్థనలో,ఎలాంటి పొర పాటులు మరియు అవకత వకలు జరగకుండా ఉండ టానికి,వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని,ఈ సందర్భంగా అన్నారు.యాత్రికులు మా ప్రార్థనలో దేశం యొక్క సమైక్యత అభివృద్ధి మరియు శాంతి నెలకొల్పాలని,అల్లాతో ప్రార్ధన చేయాలని వారు ఈ సందర్భంగా అన్నారు. అనంతరం యాత్రికులను శాలువా మరియు పూల దండతో ఘనంగా సన్మానిం చడం జరిగింది.ఈ కార్య క్రమంలో మజీద్ కమిటీ సభ్యులు,ముస్తాఫ్ చౌదరి, అత ఉర్ రహమాన్ షకీల్ ముస్తఫా ఖాదిరి కాజమ్ అహ్మద్,షేక్ మీరా చౌదరి, సాదేఖ్ అలీ ఇక్బాల్ అహ్మద్, రహీంఉద్దీన్ మోహి ఉద్దీన్ ఆదిల్ సుజావుద్దీన్,ఇసాఖ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజు మాదిగకు దళిత రత్న పురస్కారం

### ఉద్యమకారుడు నాగరాజుకు దళిత రత్న గౌరవం



కోదాడ టౌన్,ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):

ఎస్సీ వర్గీకరణ మలిదశ ఉద్యమకారుడు, కోదాడ పట్టణానికి చెందిన బచ్చులకూరి నాగరాజు మాదిగకు రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డుతో గౌరవించింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సమక్షంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. ఉత్సవాల కమిటీ చైర్మన్ గంటా సుదర్శన్ చేతుల మీదుగా నాగరాజు ఈ అవార్డును అందుకున్నారు.



జాతి ప్రయోజనాల కోసం ఆయన చేస్తున్న పోరాటానికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వామినై జాతి కోసం కృషి చేస్తున్నానని, ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. తనకు సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కోదాడ ఎమ్మార్వో కార్యాలయంలో అవినీతి బాగోతం

### నిబంధనలకు వ్యతిరేకంగా భూమి బదలాయింపు

### తనకు అధికారులు అన్యాయం చేశారని బాధితుడు జహీర్ అహ్మద్ ఆవేదన

### గతంలో కోదాడ ఎమ్మార్వో కార్యాలయంలో ధరణి ఆపరేటర్ గా పనిచేసి టర్మినేట్ అయిన ఓ ఉద్యోగి ఈ దందలో కీలకపాత్ర అని బాధితుల ఆరోపణ





కోదాడ టౌన్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):

కోదాడ మండలం ద్వారకుంట రెవెన్యూ పరిధిలోని 134 సర్వే నెంబర్ లో గల ఐదు ఎకరాల రెండు గుంటల భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా రెవెన్యూ అధికారులు కోదాడకు చెందిన జలీల్ నాయక్ పేరు పైకి మార్చారని బాధితుడు జహీర్ అహ్మద్ బుధవారం కోదాడ ఆర్టీవో కార్యాలయం ముందు అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన తెలిపి విలేకరుల సమావేశంలో రోధిస్తూ వెల్లడించారు. తన తల్లి అహ్మద్ ఉన్నిసా బేగం పేరా ఈ భూమి ఉందని గత ఏడాది జులైలో సెల్ కం జిపిఏ డాక్యుమెంటు తో ఈ భూమిని నాలా కన్వర్షన్ మూటేషన్ చేశారని వాపోయాడు. ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేసే టర్మినేట్ అయిన ధరణి ఆపరేటర్ వెంకయ్య, ఈ దందాలో కీలక వ్యక్తి అని ఆరోపించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనార్టీ సీనియర్ నాయకుడు ఒకరు ఎమ్మార్వో పైకి ఒత్తిడి తీసుకువచ్చి వీరికి సహకరించారని తెలిపారు. ఇట్టి భూమి పంచనామా సైతం అర్ ఐ జగదీష్ భూమి వద్దకు వెళ్లి ప్రక్కన రైతులతో కాకుండా వారికి అనుకూలమైన వ్యక్తులతో సాక్షిగా సంతకాలు చేయించి పంచనమా చేశారని క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ముడుపులు తీసుకొని రిపోర్టు ఇచ్చారని ఆరోపించారు. ఇదే విషయమై తనకు న్యాయం జరగాలని లోకాయుక్తను ఆశ్రయించానని బాధితులు వాపోయాడు. స్థానిక ఎమ్మార్వో వాజీద్ అలీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించి భూమిని తమకు కాకుండా చేశాడని ఇప్పటికైనా పై అధికారులు స్పందించి తమకు న్యాయపరంగా చెందల్సిన భూమిని అప్పగించి అక్రమంగా భూమిపై హక్కులు కల్పించిన ఎమ్మార్వో, ఆర్ ఐ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తన తల్లి 2010లో మృతి చెందినదని కాగా 2006లో జిపిఏ చేసిందని తెలిపారు. చనిపోయిన తర్వాత 2025 జూలైలో అధికారులు జిపిఏతో అన్యాయంగా ముటేషన్ చేశారని తెలిపారు. వ్యక్తి చనిపోయిన తర్వాత జిపిఏ చెల్లదని అధికారులకు తెలిసిన ముడుపులతో చేశారని ఆరోపించారు.

# ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

### ఏసిపి శ్రీనివాస్ నాయుడు కి వినతి పత్రం అందజేత

ఆలేరు ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి ద్వేయంగా పనిచేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా ద్వారా ఇంస్టాగ్రామ్ ద్వారా ఆరోపణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆలేరు మాజీ ఎంపీపీ అశోక్ బుధవారం ఏసీపి శ్రీనివాస్ నాయుడు కి సీఐ యాలాద్రికి ఆలేరు ఎస్సై వినయ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరం నగరం సర్పంచ్ కంపరాజు వెంకటేశ్వరరాజు, మండల నాయకులు కంథీ నాగరాజు, వీరభద్రం రాజు తదితరులు పాల్గొన్నారు




# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### గ్రామ సర్పంచ్ రజిత శ్రీరాములు

ఆలేరు ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని పెద్ద బావి చాకంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆలేరు వారి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి వేల్పుల రజిత శ్రీరాములు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మోటకొండూర్ మండల ఎమ్మార్వో. రాజేందరు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పిఎసిఎస్ తాజా మాజీ అధ్యక్షులు మొగులగాని మల్లేష్ , ఉప సర్పంచ్ చేపూరి అంజిరెడ్డి , వార్డు మెంబర్లు వాకిటి మల్లారెడ్డి,జల్తా రాజు, బండ రజిని,వేల్పుల నాగరాణి, సాపిడి నవ్య, =× లు ఆసిఫ్, రామారావు లు ఏపీఎం,



జిపిఓ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాపిడి ఉపేందర్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క నాగిరెడ్డి , పెద్దబావి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాధవ రెడ్డి , రైతులు మరియు పిఎసిఎస్ ఆలేరు కార్యదర్శి ఇందూరి వెంక రెడ్డి తదితరులు పాల్గొనరూ

# ఆత్మీయ అభినందన సభ పోస్టర్ ఆవిష్కరణ

**ఆలేరు ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏబీవీపీ ఆలేరు పూర్వ కార్యకర్తల ఆధ్వర్యంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పూర్వబాగ్ కో ఆలేరు రాజపేట యాదగిరిగుట్ట ఇన్చార్జి కన్వీనర్ గా పనిచేసిన ఆలేరు మున్సిపాలిటీ ఐదో వార్డ్ కౌన్సిలర్గా గెలుపొందిన సంపత్ ఆత్మీయ అభినందన సభ పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ పేరేపు ఆనందు హాజరై మాట్లాడుతూ ఆలేరు ప్రాంతం నుండి పాసికంటి సంపత్ ఏబీవీపీలో విద్యార్థుల సమస్యల సాధనకై పోరాటాలు చేసి తదనంతరం భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుల పనిచేసి నేడు ప్రజా క్షేత్రంలో జరిగిన మున్సిపాలిటీ ఐదో వార్డులో విజయ కేంద్రం ఎగరవేయడం సంతోషకరమన్నారు. ఏప్రిల్ 19 ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక కమలమ్మ జనార్దన్ గార్డెన్లో ఆంధ్రప్రదేశ్ చతిస్గడ్ ప్రాంత పూర్వ సంఘటన కార్యదర్శి నారిశెట్టి ఆదిశేషు విచ్చేస్తున్నారు . కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైదా భాస్కర్, దీపక్ చారి ,శ్రీకాంత్ ,వినయ్, అక్షయ్ పాల్గొన్నారు.




# గురుకులాలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక



**ఆలేరు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సాత్విక్ ఆర్థికు ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో సీటు సాధించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ సిద్దులు ,ఏ ఏ పీ సి చైర్మన్ సుదగాని సబిత, శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. అనంతరం సర్పంచ్ సిద్దులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుంది అనడానికి నిదర్శనమే ఈ విద్యార్థులు సాధించిన గురుకుల సీట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు నీలిమ స్వాతి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అడ్మిషన్లు అందజేస్తున్న అధ్యక్షురాలు: బల్లూగరి స్నేహ దుర్గయ్య

**కోదాడ టౌన్,ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):**

ఆస్క్ కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పాలిటెక్నిక్, టిజి ఆర్జెసి కోచింగ్ సెంటర్ లో విద్యార్థులకు అడ్మిషన్లు అందజేస్తున్న అధ్యక్షురాలు బల్లూగరి స్నేహ దుర్గయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ది:16-04-2026 నుండి పాలిటెక్నిక్, టీజి ఆర్జెసి తరగతులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడతాయని విద్యార్థిని విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా తరగతులకు హాజరు కావాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు పాలిటెక్నిక్, టీజీ ఆర్జెసి కోచింగ్ లో ఎక్కువ అడ్మిషన్లు తీసుకోవడం పట్ల ఆస్క్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, పర్యవేక్షకులు బొడ్డు. హుస్సేన్, నందిపాటి సైదులు, కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, మాతంగి. సురేష్, కనుకు శ్రీకాంత్, విద్యార్థి ఎం గగన్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.




# బిడ్డ ఎదుగుదలకు పోషకాహారం ప్రముఖ పాత్ర వహిస్తుంది

## మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, సిడిపివో స్వరాజ్యం

**ఆలేరు ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి**

బిడ్డ ఎదుగుదలకు పోషకాహారం ప్రముఖ పాత్ర వహిస్తుందని బిడ్డ యొక్క మెదడు అభివృద్ధి వెయ్యి రోజులలో జరుగుతుందని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, సిడిపివో స్వరాజ్యం అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆలేరు కార్యాలయంలో పోషణ పక్వాడ 9 నుండి 23 కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతులు నిర్వహించరూ ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ గర్భవతి కాలంలో గర్భిణీ తీసుకోవలసిన ఆహారం జాగ్రత్తలు తెలియజేశారు. ప్రతి గర్భిణి హాస్పిటల్ నార్మల్ డెలివరీ అయ్యాలా చూసుకోవాలని డెలివరీ తర్వాత ముర్రుపాలు పట్టించాలని ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని ఆరు నెలలు నిండిన వెంటనే అనుబంధ పోషకాహారం అందించాలన్నారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడం వలన రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుందని బిడ్డకి బిడ్డకి ఎడం ఉంటుందని తెలియజేస్తూ అంగన్వాడీలో అందిస్తున్న పోషకాహారం ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ మరియమ్మ మార్క్, ఎమ్మార్వో ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఏపీఎం సత్యనారాయణ, సూపర్వైజర్లు ఆండాలు, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు వేల్పురులు తదితరులు పాల్గొన్నారు




# తల్లిబిడ్డల ఆరోగ్యానికి- పోషణ బాట

చింతపల్లి ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి)తల్లిపిల్లల సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షోత్సవాలు (పోషణ పక్వాడ) నిర్వహిస్తున్నాయి. ఇందులోనే భాగంగా మండల పరిధిలోని మదనాపురం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై ప్రజలకు, విస్తృతంగా అవగాహన కల్పించారు.గర్భిణీలు,బాలింతలు,చిన్నారుల్లో పోషకహారలోపం, రక్తహీనతను పారదోలి ఆరోగ్యకరమైన సమాజా నిర్మాణం కోసం ఈ కార్యకమనికి శ్రీకారం చుట్టారు.అనంతరం సర్పంచి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం సూచన మేరకు అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి బాలింతలు,గర్భిణీలు,ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవలన్నారు.ఈ పోషణ పక్వాడ కార్యక్రమం ఈ నెల 9 నుండి 23 వరకు నిర్వహిస్తున్నట్లు సూపర్వైజర్ సుగుణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచి విజయలక్ష్మి,సూపర్వైజర్ సుగుణ,అంగన్వాడీ టీచర్ మమత,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు




# బస్టాండ్ లో ఘనంగా అగ్ని భద్రత వారోత్సవాలు 2026

**కోదాడ టౌన్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):**

కోదాడ బస్టాండ్ ఆవరణంలో 2026 అగ్ని భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అగ్నిమాపక అధికారి కే బాబు ప్రారంభించారు. ప్రతిఒక్కరు అగ్ని భద్రతపై అవగాహనా పెంచుకోవాలని అన్నారు. ప్రయాణికులకు బస్సు డ్రైవర్లకు సిబ్బందికి అగ్ని ప్రమాదం ఏ విధంగా మార్చుకోవాలో వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, ఫైర్ సిబ్బంది లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎం శ్రీనివాసరావు, ఆర్ నాగయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి సందర్భంగా రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ

మిర్యాలగూడ, ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ): అంబేద్కర్ 135వ, జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ కౌన్సిలర్,బి ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల ఐక్య వేదిక నాయకుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు మంద సైదులు, పోలేపల్లి రాము, మాతంగి యాదగిరి,దైద నాగరాజు,నాగేందర్,అరవింద్, బంటు శివ, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.



# ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం.

**నడిగూడెం, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే టి జి ఎస్ డబ్ల్యు ఆర్ జె సి ఈ టి, 2026 ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు.తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ప్రతిభా కేంద్రాలు(సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సి ఓ ఈ) రెగ్యులర్ జూనియర్ కాలేజీలు, సైనిక్ కాలేజీలు, ఒకేషనల్ కాలేజీలు, అదేవిధంగా బాలికల కోసం సైన్స్, ఆర్ట్స్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈనెల 25 లోపు దరఖాస్తులను ఆన్లైన్ చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష మే 15న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు అధికారిక వెబ్సైట్లు చూసుకోవచ్చు అని తెలిపారు. దరఖాస్తులను వెబ్ సైట్ల ద్వారానే అందజేయాలని అన్నారు.

# ఫేయిర్ వెల్ పార్టీ కోసం జమ చేసిన డబ్బులతో అన్నదానం నిర్వహించిన ప్రెసిడెన్సీ పాఠశాల విద్యార్థులు

**భువనగిరి,ఏప్రిల్ 15**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని ప్రెసిడెన్సీ పాఠశాల విద్యార్థులు,పదవ,తరగతి పరీక్షలు ముగిసిన సందర్భంగా



ఫెయిర్ వెల్ పార్టీ కొరకు,విద్యార్థులు జమ చేసిన,డబ్బులను ఒక గొప్ప హృదయం తో,అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఫెయిర్ వెల్ పార్టీ లో డీజేలు,పెట్టి ఎగిరి గంతులేయడం కంటే అనాధ ఆశ్రమం లో ఉండే,నిరుపేద వారికి అన్నం వండించి పెట్టడం మేలు అని అందరం అనుకున్నామని అన్నారు.ఈ రకంగా సేవ కార్యక్రమం నిర్వహించాలని తమను ప్రోత్సహించిన ప్రెసిడెన్సీ విద్య సంస్థ ల అధినేత తీగల జయలక్ష్మి అని అన్నారు. ఆమె స్ఫూర్తి తోనే ఇలా చేశామని అన్నారు.అలాగే జయలక్ష్మి మాట్లాడుతు విద్యార్థి దశ నుండే సేవ కార్యక్రమాలు అలవాటు చేసుకోవడం చాలా గొప్ప విషయమని విద్యార్థులను అభినందించారు.ఈ అన్న దాన కార్యక్రమం లో పాఠశాల అకాడమీక్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వృద్ధుడు కేసు నమోదు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామానికి చెందిన ఐతగోని బిక్షం (70) తప్పిపోయినట్లు అతని బంధువు ముత్యాల గోపయ్య గురువారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 7వ తారీఖున ఉదయం సమయంలో సల్కనూరు గ్రామం వైపు నడుపుకుంటూ వెళ్లిన బిక్షం తిరిగి ఇంటికి రాకపోవడంతో నాటినుండి అతని ఆచూకీ కోసం బంధువుల



ఇళ్లతో పాటు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికిన జాడ తెలియలేదని దాంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తప్పిపోయిన వృద్ధుడి ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# సమాజ సేవకు గుర్తింపుగా జాజుల వీరయ్యకు 'దళిత రత్న' పురస్కారం

**- రవీంద్రభారతిలో ఘనంగా ప్రదానం**

**- తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

**నాగారం ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి.**

హైదరాబాద్లోని రవీంద్రభారతిలోమంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక సేవకుడు జాజుల వీరయ్యకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే 'దళిత రత్న' పురస్కారం ప్రదానం చేశారు. రాష్ట్ర దళిత రత్న పురస్కారాల ఎంపిక కమిటీ కో-చైర్మన్ అనిల్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.గత 25 ఏళ్లుగా సమాజ సేవలో నిమగ్నమైన జాజుల వీరయ్య విద్య, వైద్యం వంటి మౌలిక అవసరాలు అందుకోలేని వారికి అండగా నిలుస్తూ సేవలందిస్తున్నారు.మహిళా, యువజన సాధికారత కోసం కృషి చేయడంతో పాటు రైతులకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు వంటి కార్యక్రమాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు.ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతి వేడుకల



సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందజేస్తుంది. ఈ సందర్భంగా జాజుల వీరయ్య తెలంగాణ ప్రజాప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తాను ఎప్పటికీ సమాజ సేవలోనే కొనసాగుతానని, మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతానని ఆయన తెలిపారు.

# కర్నే అరవింద్ చిత్రపటానికి.. కేటీఆర్, హరీష్ రావు ల నివాళి

**ఇటీవల గుండెపోటుతో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నేత కర్నే అరవింద్ మృతి**

**మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్న కుమారుడు కర్నే అరవింద్**

**కర్నే అరవింద్ కుటుంబాన్ని ఓదార్చిన కేటీఆర్ హరీష్ రావు**

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 15, ( ప్రజాజ్యోతి ) : ఆదివారం గుండెపోటుతో మృతి చెందిన బిఆర్ఎస్ యువజన రాష్ట్ర నేత కర్నే అరవింద్ చిత్రపటానికి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావును నివాళులర్పించారు. ఇబ్రహీంపట్నం లోని కర్నె అరవింద్ ఇంటికి వచ్చిన కేటీఆర్ హరీష్ రావు లు అరవింద్ తల్లిదండ్రులను బాబాయి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ లను పరామర్శించి ఓదార్చారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కర్నే అరవింద్ కుటుంబం కొన్నేళ్లుగా ఇబ్రహీంపట్నంలో ఇల్లు నిర్మించుకొని అక్కడే నివాసం ఉంటున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో బాబాయి



మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తూ వచ్చారు. టిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు అన్ని ఉద్యమాలలోనూ ముందుండి పనిచేశాడు. ఆదివారం బావమరిది పెళ్లి వేడుకలో ఉండగానే గుండెపోటు వచ్చి మృతి చెందాడు. కర్నే అరవింద్ కు భార్య, కూతురు ఉన్నారు. బుధవారం కేటీఆర్ హరీష్ రావులు ఇంటికి రాగానే ఒక్కసారిగా కన్నీటి పర్యంతమైన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ను హత్తుకొని





ఓదార్చారు. అరవిందు తల్లిదండ్రులను ఓదార్చారు. వారి వెంట మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ క్యామ మల్లేశం, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఇబ్రహీంపట్నం మునుగోడు నియోజకవర్గాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీ - పలు అంశాలపై అవగాహన



చింతలపాలెం, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా చింతలపాలెం మండల కేంద్రంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ చింతలపాలెం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు "హెల్మెట్ ధరిద్దాం -- ప్రాణాలను కాపాడుకుందాం", "సేఫ్టీ ఫస్ట్ -- హెల్మెట్ మస్ట్" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు అధికంగా జరిగే అవకాశముందని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణనష్టం నివారించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అదే విధంగా ఎస్సై సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో మానవహారం నిర్వహించి బాధ్యతగల పౌరులుగా వ్యవహరించే విధానంపై సూచనలు ఇచ్చారు. డ్రగ్స్ నిర్మూలన, మహిళలు - పిల్లల భద్రత, సైబర్ మోసాల నివారణ, నకిలీ విత్తనాలు - ఎరువుల నియంత్రణ, యువతకు ఉపాధి అవకాశాలు, పర్యావరణ పరిరక్షణ వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ఎంఈఓ నారపరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి



నాగారం ఏప్రిల్15 ప్రజా జ్యోతి.

గ్రామాల అభివృద్ధికి వార్డు సభ్యులు తోడ్పాటు అందించాలని ఎంపీడీవో ఏ. భీమ్ సింగ్ అన్నారు. బుధవారం వర్ధమానుకోట రైతు వేదికలో వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమన్నారు. అలాగే టి ఓటిలు పంచాయతీరాజ్ యాక్ట్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల బుచ్చిబాబు , సూపర్ టెంట్ ఏ .మల్లేశ్వర్ టి ఓ టి లు వెంకన్న, అరుణ్, నవీన్ రెడ్డి, , పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కొమ్ము అరుణ్ ని సన్మానించిన మండల కార్యదర్శిలు.



నాగారం ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన కొమ్ము అరుణ్ ను నాగారం మండల పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు వట్టే సురేష్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యదర్శివ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్యదర్శుల యొక్క డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు ప్రధాన కార్యదర్శి అంబేద్కర్, కోశాధికారి దావుల సతీష్, సంతోష్,నరేష్,వెంకటేష్, చంద్రశేఖర్,కిరణ్,గోపి భవాని,శివ,నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం- వ్యవసాయ శాఖ తలపెట్టిన నకిలీ విత్తనాలపై అవేర్నెస్ ప్రోగ్రాం

దేవరకొండ , ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)
దేవరకొండలో నకిలీ మరియు హెచ్‌టి (ను) పత్తి విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 15న అవగాహన సదస్సు నిర్వహించారు. అక్రమ విత్తనాల వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించి, చట్టవిరుద్ధమైన విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అసోసియేషన్ నాయకులు కోరారు.

ముఖ్య వివరాలు:

నిర్వహణ: దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీసులో, అధ్యక్షుడు బండారు సుధాకర్, ఉపాధ్యక్షుడు గుండగాని యాకస్వామి, కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్, కోశాధికారి జెల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం జరిగింది.

లక్ష్యం: నిషేధిత ను పత్తి విత్తనాలు మరియు నకిలీ విత్తనాల వాడకాన్ని అరికట్టడం. అక్రమార్కుల అంతు చూడడం

కార్యక్రమం: గ్రామ గ్రామాన రైతులను కలిసి, ఈ విత్తనాల వల్ల కలిగే నష్టాలను, చట్టపరమైన ఇబ్బందులను వివరించాలని అసోసియేషన్ సభ్యులకు సూచించారు.

ఈ ప్రోగ్రాంలో పాల్గొన్నవారు: గౌరవ అధ్యక్షులు గులాం జాఫర్, గుండా రాజారావు, ముఖ్య సలహాదారులు మరియు సమన్వయ కర్తలు యాద వెంకటరామయ్య, ఎర్ర విజయ్, కామ్మంపాటి వెంకటేశ్వర్లు, జూలూరి ఆంజనేయులు, గుండాల శ్రీకాంత్, చాట్ల అఖిల్, సహాయ కార్యదర్శులు జెట్టి శంకర్, మనం రమేష్, సహాయ కోశాధికారులు గంజి సాయి, టేకులపల్లి వెంకటేష్, సోషల్ మీడియా విభాగం షేక్ సయ్యద్ పాషా, మాజీ అధ్యక్షులు షేక్ జావిద్ మరియు సభ్యులు యాద రాము, బ్రహ్మ రెడ్డి తదితరులు. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాల వాడకం, చట్టబద్ధమైన విత్తనాల గుర్తింపుపై అవగాహన పెంచడం జరిగింది.



# కొత్తగూడెం గ్రామ లింకు రోడ్ల నిర్మాణం చేపట్టాలి

## సిపిఎం యాదాద్రి జిల్లా నేత శ్రీనివాసచారి డిమాండ్

## సిపిఎం పోరు బాటలో భాగంగా రోడ్ల పరిశీలన

సంస్థాన్ నారాయణపురం,
ఏప్రిల్ 15, ( ప్రజాజ్యోతి ) : సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన లింకు రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాస చారి డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పోరు బాటలో భాగంగా బుధవారం కొత్తగూడెం గ్రామంలో ఆ పార్టీ బృందం పర్యటించింది. ప్రజలతో మాట్లాడి గ్రామ సమస్యలన్నింటిని తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా కొత్తగూడెం గ్రామం నుంచి కొండ్రంబావి రోడ్డు వరకు ఒక లింకు రోడ్డు, కొత్తగూడెం నుంచి దేవి రెడ్డి గూడెం సేరి గూడెం అడ్డరోడ్డు వరకు మరో లింకు రోడ్డును నిర్మించాలని ఎన్నో ఏళ్లుగా ఎమ్మెల్యేలను ఎంపీలను కోరుతూ వచ్చామన్నారు. ఎన్నికలకు ముందు రోడ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఇప్పుడు ఆ రోడ్లను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ మూడు రోడ్లు పూర్తయితే గ్రామాలను కలుపుతూ ఆర్టీసీ బస్సు నడపవచ్చునన్నారు. ప్రస్తుతం ఈ రోడ్లు గుంతల మయంగా మారి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఎమ్మెల్యే ఎంపీలు రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి మాట నిలబెట్టుకోవాలని శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు రాచకొండ కృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి కొమ్ము మల్లేశం, ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ, నాయకులు ఉడత గాలయ్య, రొమ్ములు గాలయ్య, ఉడత పద్మ, రొమ్ముల జంగమ్మ, సుర్కంటి పాపిరెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోచంపల్లిలో వజ్రోత్సవాలు...75 ఏళ్ల భూదాన్ ఉద్యమానికి జ్ఞాపకంగా పాదయాత్ర

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)**

భూదాన్ ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పోచంపల్లిలో ఈ నెల 18న నిర్వహించనున్న భూదాన్ జయంతి వజ్రోత్సవాల నేపథ్యంలో శివరాంపల్లి నుంచి పోచంపల్లి వరకు మూడు రోజులపాటు భూదాన్ స్ఫూర్తి పాదయాత్రను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంఘమిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర ఏప్రిల్ 16 నుంచి 18 వరకు కొనసాగనుంది. ఈ వజ్రోత్సవాల కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను బుధవారం నిర్వాహకులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ తడక యాదగిరి, పట్నం కృష్ణకుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత్ లవ్ కుమార్ పాల్గొన్నారు. ం 9 గంటలకు శివరాంపల్లిలోని కస్తూర్బా ప్రకృతి చికిత్సాలయం వద్ద ప్రారంభమవుతుంది. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ప్రత్యేక అతిథిగా పాల్గొంటారు. ఉదయం 8 గంటలకు పాదయాత్రికులు ఆరాంఘర్ వద్దకు చేరుకుని అల్పాహారం అనంతరం ప్రారంభ సమావేశంలో పాల్గొని పాదయాత్రను ప్రారంభిస్తారు. మొదటి రోజు పాదయాత్ర శివరాంపల్లి నుంచి ఎల్బీనగర్ వరకు పలు ప్రాంతాల మీదుగా సాగి, మధ్యాహ్నం వైట్ హౌస్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద భోజన విరామం ఉంటుంది. అనంతరం సాయంత్రం పెద్ద అంబర్‌పేట వరకు కొనసాగి, అక్కడ రాత్రి బస ఏర్పాటు చేశారు.

రెండవ రోజు పాదయాత్ర పెద్ద అంబర్‌పేట నుంచి రామోజీ ఫిలిం సిటీ, అబ్దుల్లాపూర్ మెట్ మీదుగా బాటసింగారం చేరుకుంటుంది. అక్కడ మధ్యాహ్న భోజనం అనంతరం సాయంత్రం స్వామి రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్ వరకు కొనసాగి, అక్కడ రాత్రి బస ఉంటుంది. మూడవ రోజు పాదయాత్ర స్వామి రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్ నుంచి పోచంపల్లి చేరుకుని, చౌటుప్పల్ చౌరస్తా వరకు సాగుతుంది. ఈ సందర్భంగా ప్రథమ భూదాత వెదిరె



రామచంద్రారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు వినోబా మందిరాన్ని సందర్శించి, అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. మూడు రోజులపాటు పాదయాత్రలో పాల్గొన్న వారికి వజ్రోత్సవ సభలో ప్రత్యేక సన్మానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ నాయకులు, భూదాన్ ఉద్యమ కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.

# హనుమపురం గ్రామంలో కూతుర్ని చంపిన కన్న తండ్రి

**భువనగిరి,రూరల్ ఏప్రిల్ 15**

(ప్రజాజ్యోతి)భువనగిరి మండలం హనుమపురం,గ్రామానికి చెందిన ఎర్రబోయిన శ్రీరాములు,పుట్టుకతో మూగ,మరియు చెవిటి వాడు.తేదీ 15 .04.2026 ఉదయం సుమారు 08:30 గంటలకు ఇంట్లో,గొడవపడి తన కూతురు ఎర్రబోయిన నిత్యశ్రీ వయసు (23 నెలలు) ని తన బండి పైన,బలవంతంగా తీసుకుని గ్రామ శివారులోకి తీసుకుని వెల్లి,గొంతు నులిమి చంపేశాడు.కొంత సమయం తర్వాత,శ్రీరాములు తన అన్న అయిన రాజు కి వీడియో కాల్ చేసి నిత్యశ్రీ లేవట్లేదు అని



చూపిం చాడు.శ్రీరాములు అన్న,అయిన రాజు, హుటా హుటిన అక్కడికి చేరుకొని నిత్యశ్రీ ని భువనగిరి జనరల్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళగా మరణిం చినట్లు డాక్టర్ లు ధృవీకరించారు.బాలిక తాత మల్లేష్ ఇచ్చిన,ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్,మిర్యాల అనిల్ కేసు నమోదు చేసుకొని తండ్రి ని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు..

# శంకుస్థాపనలకే పరిమితమైన రోడ్లు: సిపిఎం ఆగ్రహం




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):**

మండలంలో శంకుస్థాపన చేసి వదిలేసిన రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ ఆధ్వర్యంలో నిలిచిపోయిన రోడ్లను పరిశీలించారు. శంకుస్థాపన చేసి 15 నెలలు గడిచినా పనులు ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని విమర్శించారు. ఎన్నికల దృష్ట్యా కేవలం శంకుస్థాపనలు చేసి వదిలేశారని ఆరోపించారు. గుంతలమయమైన రోడ్ల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, నాయకులు చుక్క రజినీకాంత్, కుతాటి అశోక్, రసూల్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మర్రిగూడ, ఏప్రిల్ 15(మనం న్యూస్):మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మర్రిగూడ ఐకేపీ పీపీసీ సెంటర్ ను బుధవారం రోజు మర్రిగూడ తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి.సి మునయ్య, ఎ.పి.ఎం వెంకటేశ్వర్లు,మాల్



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్,డైరెక్టర్ మేకల జగన్ రెడ్డి,డైరెక్టర్ జమ్ముల వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్,పాల్వాయి అనిల్ రెడ్డి, సర్పంచ్లు శిరీష లోకేష్ గౌడ్,కోడాల వెంకట్ రెడ్డి,లపంగి నర్సింహా,గుణగంటి నర్సింహా,కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి,మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, కోశాధికారి అనూష, సీసీ ఇందిరా వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## సర్పంచ్ గూగులో కృష్ణ నాయక్

**నూతనకల్.. ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని బక్క హేమ్ల తండా గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ గుగులోత్ కృష్ణ నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు పనిస్థలాలను సందర్శించి ఉపాధి హామీ కూలీల పనితీరును, పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రస్తుత ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కార్మికులు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పనికి వచ్చే వారు తప్పనిసరిగా తగినంత నీరు తాగాలని, తలపై కాటన్ దుస్తులతో పాటు తల పైన టోపీలను ధరించాలని, మధ్యాహ్నం వేళల్లో కొంత విరామం తీసుకోవాలని



చెప్పారు. అలాగే అధికారులు పనిస్థలాల్లో తాగునీరు, నీడ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేందర్ నాయక్ పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్ ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 15, ( ప్రజాజ్యోతి ) : ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రంలో సిపిఐ నాయకులు ధర్నా చేశారు. గత పది రోజులుగా రైతులు వరి కోతలు కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో కుప్పలుగా పోసి ఎదురుచూస్తున్నారని విమర్శించారు. ప్రతినిత్యం ధాన్యాన్ని ఆరబోసి సాయంత్రం కుప్పలుగా పోసి ఇండ్లకు వెళుతున్నామని వర్షం వస్తే టార్పాలిని సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎటువంటి శరత్తులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు టెంట్లు వేయాలని, తాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, ఉచితంగా సుతిలి సప్లై చేయాలని డిమాండ్ చేశారు. సుతిలి హమాలి ఖర్చులను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు తోకల రామ్ రెడ్డి, నాయకులు పల్లె మల్లారెడ్డి, భీమనపల్లి గాలయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, ఈద మల్లయ్య, సింగపంగ రమేష్, మారయ్య, ఎల్లయ్య, చిలువేరు పెంటయ్య, చిలువేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల సత్వర పరిష్కారంపై

# ‘అమిత్ ‘ఆసక్తి

## అక్రమాలపై “నారాయ(ణ్)”ణాస్త్రం. తనదైన పాలనతో మిర్యాలగూడ పై సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ చెరగని ముద్ర







**మిర్యాలగూడ, ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ):**

పరిశ్రమికంగా సెలవేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ డివిజన్ పాలన సౌలభ్యం కోసం సబ్ కలెక్టర్ స్థాయి హోదా సంతరించుకుంది.మొట్ట మొదటి సబ్ కలెక్టర్ గా ఐఏఎస్ అధికారి నారాయణ్ అమిత్ మాలెంపాటి బాధ్యతలు చేపట్టారు. సబ్ డివిజన్‌లో అడుగుపెట్టిన నాటి నుండి అమిత్ నారాయణ్ ఒకే నినాదంతో ముందుకు సాగుతున్నారు.ప్రభుత్వ భూమి - ప్రజా ఆస్తి వాటి ప్రక్షాళన, ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని



సమస్యను పరిష్కరించి సామాన్య ప్రజలకు న్యాయం అందించడం. ఎంతటి రాజకీయ పలుకుబడి ఉన్నా, ఎంతటి ధనబలం ఉన్నా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఆయన అస్సలు ఉపేక్షించరు. చార్జ్ తీసుకున్న తక్కువ సమయంలోనే ఆక్రమణల చెరలో ఉన్న ఎన్నో ఎకరాల భూమిని విడిపించి, కబ్జాదారులకు వణుకు పుట్టించారు. చట్టం ఎవరికీ చుట్టం కాదు అని నిరూపిస్తూ, ఆయన చేసే మెరుపు దాడులునియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారాయి . పేదల పక్షాన ఉంటూ, భూమాఫియా పని పడుతున్న ఆయన శైలిని ప్రజలు వేనోళ్ల అభినందించారు .

### రైతే రాజు అంటూ మిల్లర్ల సిండికేట్‌కు చెక్..!:-

రైతు కష్టాన్ని దోచుకోవాలని చూసే మిల్లర్ల సిండికేట్‌పై అమిత్ నారాయణ యుద్ధం ప్రకటించారు. గిట్టుబాటు ధర విషయంలో కానీ, ధాన్యం కొనుగోలులో కానీ రైతన్నకు అన్యాయం జరుగుతుందని తెలిస్తే స్వయంగా రంగంలోకి దిగుతున్నారు.మిల్లర్ల ఆధిపత్యానికి అడ్డుకట్ట వేస్తూ,రైతులకుమద్దతుగా నిలబడటమే కాకుండా,ధాన్యం సేకరణ ప్రక్రియలోపారదర్శకతను తీసుకొచ్చారు.రైతుల కళ్లల్లో ఆనందం చూడటమే లక్ష్యంగా ఆయన సాగిస్తున్న ఈ ప్రస్థానం మిర్యాలగూడ రైతాంగానికి కొత్త ఊపిరిని పోస్తోందనడం లో అతిశయోక్తి లేదు. సేవాపథంలో సబ్ కలెక్టర్ :-కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా,సామాజిక బాధ్యతను నెరవేర్చడంలో ఆయన ముందున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి పాలన సాగించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించినప్పుడు విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందినిహెచ్చరించడమే కాకుండా,పేదలకు మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నారు.ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ,విద్యార్థులకు అందుతున్న భోజనం మరియు విద్యా ప్రమాణాలను పర్యవేక్షిస్తున్నారు. అధికారులు,ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేస్తూ,భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దుతున్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల కోసం నిర్మించిన భవిత కేంద్రాన్ని జిల్లాలోనే పేరుగాంచేలా అద్భుతంగా తీర్చిదిద్దారు.

### నిర్వాసితుల పక్షపాతి - అహర్నిశల కృషి :-

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన వైటిపిఎస్ ( యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ) భూనిర్వాసితుల సమస్యను ఆయన మానవీయ కోణంలో చూశారు. భూములు కోల్పోయినకుటుంబాలకు కేవలం పరిహారం మాత్రమే కాకుండా, వారి జీవితాల్లో వెలుగు నింపేలా ఉద్యోగ కల్పన కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించి దాదాపు 500 మందికి ఉద్యోగ అవకాశాలు ఇప్పించడంలో అద్భుతంగా కృషి చేశారు. సమస్య ఏదైనా, అది తన దృష్టికి వస్తే పరిష్కారం అయ్యే వరకు ఆయన శాయశక్తుల కృషిచేసి పరిష్కరిస్తారని పేరు గాంచారు. సంక్షేమ పథకాల అమలులో ప్రజాప్రతినిధులకు అండగా ఉంటూ పేద కుటుంబాలకు దగ్గర కృషి చేస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ పాలనా రంగంలో మిర్యాలగూడ పై తనదైన చెరగని ముద్ర వేస్తున్నారు.



# అసెంబ్లీ విప్ బీర్ల ఐలయ్యను కలిసిన రహీం షరీఫ్

### కాంగ్రెస్ మైనార్టీ జిల్లా కమిటీలో అవకాశం ఇవ్వాలని వినతి

**సంస్థాన్ నారాయణపురం,**



ఏప్రిల్ 15, ( ప్రజాజ్యోతి ) : కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కమిటీలో స్థానం కల్పించాలని అసెంబ్లీ విప్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ కోరారు. బుధవారం హైదరాబాదులోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తనకు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కమిటీలు చోటు కల్పించాలని కోరారు.

## ఐకెపి కేంద్రం ప్రారంభం



**ఆలేరు ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపూరి గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రం బుధవారం గ్రామ సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. పండించిన వరి ధాన్యం ఐకెపి కేంద్రాల వద్ద కొనుగోలు చేసి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద మంచినీళ్ల కొరత ఉండకూడదు అన్నారు. గన్ని బ్యాగుల కొరత ఉండకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. రైతులను ఏమాత్రం ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, సీఈవో వెంకటరెడ్డి నాయకులు పేరేపు రాములు, బిక్షపతి, రాములు, రవి, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యానికి.. మద్దతు ధర..

నూతనకల్.. ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):

రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం అందించే మద్దతు ధరలను పొందాలని నూతనకల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బాష గంపల జానయ్య అన్నారు బుధవారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమ శాతాన్ని పరిశీలించి మాట్లాడుతూ తేమశాతం 17% వచ్చే విధంగా తూర్పార పట్టిన తాలు. మట్టి పేళ్లు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో శ్రీలత ఉమా శైలజ రజిత సంపత్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు నిబంధనల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన పెంచుకోవాలి..!







### – వన్ టౌన్ సి ఐ నాగభూషణరావు

### శాస్త్ర హై స్కూల్లో అవగాహన సదస్సు

**మిర్యాలగూడ,ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ):**

విద్యార్థి దశనుండే ట్రాఫిక్ నిబంధనల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వన్ టౌన్ సిఐ నాగభూషణరావు కోరారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని శాస్త్ర హై స్కూల్ లో అరైవ్ – అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారులు హెల్మెట్ ధరించాలని, బస్సులు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. విద్యార్థులు కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తుంది మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదిరెడ్డి, పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్, కరస్పాండెంట్ పాశం శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపల్ పాశం సింధూ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు చేయాలి

### రైతు సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి



పెన్ పహాడ్, ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. పెన్ పహాడ్ మండలంలో ఐకేపీ (×ఖూ) ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించి రైతులను ఆదుకోవాలన్నారు. సన్న వడ్లకు ప్రకటించిన బోనస్‌ను వెంటనే చెల్లించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. మండలంలోని రాగి చెరువును రిజర్వాయర్‌గా మార్చి,పరివాహక ప్రాంత గ్రామాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పొలాలకు వెళ్లే బాటలు (రోడ్లు) నిర్మించాలని మరియు పంట కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి చివరీ తడి భూములకు నీరు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులకు ట్రాక్టర్ల సబ్సిడీని మంజూరు చేయాలన్నారూ.మార్కెట్లో వస్తున్న నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వం పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ జీఎంపీస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వీరబోయిన రవి వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు సిఐటియు మండల కన్వీనర్ రణపంగ కృష్ణ రైతు సంఘం మండల నాయకులు మోదుగు రవీందర్ రెడ్డి మేకల నాగిరెడ్డి మాతంగి వెంకన్న మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి.. సర్పంచ్ లింగరాజు

**నూతనకల్.. ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):**

రైతులు కోసిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామ సర్పంచ్ గాడుదుల లింగరాజు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ గ్రామంలో రైతులు ధాన్యం కోసి ఇప్పటికే 20 రోజులు గడిచినా, ఇంకా కొన్ని కేంద్రాలు కేంద్రాలను ప్రారంభం కాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. దీనివల్ల రైతులు తమ పంటను నిల్వ ఉంచుకోవడానికి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యం నిల్వ ఉండడంతో నష్టపోయే ప్రమాదం ఉంది. అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలి” అని కోరారు.అలాగే, ఆలస్యం వల్ల ధాన్యం నాణ్యత తగ్గే అవకాశం ఉందని, రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న లక్ష్మయ్య అనిల్ సందీప్ లింగన్న అంజయ్య వెంకన్న బిక్షం మహేందర్ రాజయ్య వెంకన్న శ్రీనివాస్ రెడ్డి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు



# వరి పంట లో నాణ్యత ఉండాలి

### రైతులు అధిక లాభం పొందవచ్చు

### వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ



**మునుగోడు, ఏప్రిల్, 15, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండలం కేంద్రంలో పులిపలుపుల జమస్తాన్ పల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ మాట్లాడుతూ రైతులు తమ పంటల్ని అమ్ముకునేందుకు మార్కెట్ యార్డుకు మరియు ఇతర కొనుగోలు కేంద్రములకు తీసుకువెళ్ళే ముందుగానే నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి. ప్రమాణాలకు లోబడి ఉంటే వ్యాపారులు గానీ, కొనుగోలు చేసే సంస్థలు గానీ అట్టి సరుకుల్ని నిరాకరించడానికి అవకాశం ఉండదు. సరుకుల్ని నాణ్యత పాటించాలి. పంట కోశాక సరిగా ఆరబెట్టకపోతే గింజలకు తెగుళ్ళు సోకి, రంగు మారి పంట నాణ్యత తగ్గే ప్రమాదం ఉంది. కాబట్టి సరిగా ఆరబెట్టి రైతులు వరి కోసే ముందు హార్వెస్టర్ యొక్క స్పీడు ఎక్కువ పెట్టుకోవడం వల్ల తాలు గింజలు కొంతమేర అప్పుడే తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బ్లోయర్ల ద్వారా తాలు పట్టుకోవడం వల్ల మిల్లు దగ్గరికి వెళ్ళాక రైతులకు ఇబ్బంది కలగకుండా ఉంటుంది. కాబట్టి నేల మీద టార్పాలిన్ కానీ, ప్లాస్టిక్ సంచులు గానీ వేసి పంట ఎండబెట్టుకోవాలి రాళ్ళు మట్టిపెడ్డలు, చెత్తా చెదారం వంటి వ్యర్థ పదార్థాలు చేరకుండా జాగ్రత్త వహించాలి. పచ్చి ధాన్యాన్ని తీసుకొని వచ్చి ఇబ్బంది పడొద్దు. అని బాగా ఆరిన పంట నీ మాత్రమే అమ్మకానికి తెచ్చుకోవాలి. ధాన్యాన్ని అమ్మకానికి తెచ్చేముందు తాలుగింజలు, కల్తి గింజలు, పొల్లు, పొట్టు ఇతర వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే నాణ్యత పెరిగి, ఆశించినంత ధర కొనుగోలులలో ఉన్న ఇబ్బందులు మరియు మార్కెట్ ‘రేటు’ ను దృష్టిలో ఉంచుకొని అందరు రైతులు ఒకేసారి తమ ధాన్యాన్ని మార్కెట్కు తీసుకురాకుండా దశల వారీగా తెచ్చినచో మంచి ధర లభించి లాభమును పొందవచ్చును. అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ, ఏ ఈ ఓ ఎం నరసింహ, గ్రామ సర్పంచ్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లచ్చిమల్ల వెంకన్న కు దళిత రత్న అవార్డు

పెన్ పహాడ్ మండలం ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో మంగళవారం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం చీదేళ్ల గ్రామానికి చెందిన లచ్చిమల్ల వెంకన్నకు దళిత రత్న అవార్డును తెలంగాణ ప్రభుత్వం నుండి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతులమీదుగా అందుకున్నారు. లచ్చిమల్ల వెంకన్న విద్యార్థి దశ నుండి నాయకుడిగా అనేక ఉద్యమాలలో పాల్గొని విద్యార్థుల సమస్యలపై ముందుండి పోరాటం చేస్తూ మరోవైపు చదువులో



చురుగ్గా పాల్గొంటూ పేదరికంలో ఉండి చదువుపై దృష్టి సారించి 21 సంవత్సరానికే ఉద్యోగం సాధించాడు. విద్యార్థి నాయకులు తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక ఉద్యమకారులు, మరియు నిత్యం దళిత పేదల కోసం పరితపించి అనేక సేవ కార్యక్రమాలలో ముందుండేవారు.తెలంగాణ ఉద్యమం మొదలు 2001 మొదలుకొని 2014 వరకు,తెలంగాణ సాధన కొరకు జేఏసీతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొని 2011లో టి యు టి ఎఫ్ ఏర్పాటులో కీలక భూమిక వహించి ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా, యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా, నేడు రాష్ట్ర ప్రధాని కార్యదర్శి గా పదవులు చేపట్టారు.

# బాడిషా సైదమ్మ మృతి బాధాకరం.

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ రూరల్, ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి :**

కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాడిషా వెంకటేశ్వర్లు మాతృమూర్తి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేడు కాపుగల్లులోని వారి నివాసానికి వెళ్లి బాడిషా వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు దొంతగాని అప్పారావు గౌడ్ వాటి మెంబర్లు గుండెబోయిన కొండ కాలతిరిపి రవి, సైదమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)
మున్సిపాలిటీలోని ముక్తాపూర్ 2వ వార్డులో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.60,000 చెక్కును ఒంట్టేద్దు ఎల్లమ్మకు బుధవారం కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని, అత్యవసర సమయంలో ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నాంపల్లి, ఏప్రిల్ ,15(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని స్థానిక అంగడి బజార్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఫ్లెక్సీ ని బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఇట్టి విషయం పై నిరసన చేపట్టారు. నాంపల్లి పోలీసులు సమగ్ర విచారణ చేసి తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ తరఫున డిమాండ్ చేశారు. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అందరి కోసం భారత రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఫ్లెక్సీ ని ధ్వంసం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ దారుణానికి ఒడిగట్టిన ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఉత్సవ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.



# మిర్యాలగూడ మున్సిపాలిటీ కో - ఆప్షన్ సభ్యుల ఎంపికకు షెడ్యూల్ విడుదల

## 15 నుంచి 21 వరకు అర్హుల నుంచి నామినేషన్ల స్వీకరణ 27 న, ఎన్నిక

**మిర్యాలగూడ, ఏప్రిల్ 15,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ గ్రేడ్ వన్ మున్సిపాలిటీ పాలకవర్గంలో కో – ఆప్షన్స్ సభ్యుల ఎంపిక ప్రక్రియకు బుధవారం షెడ్యూల్ జి ఓ జారీ చేశారు. పురపాలిక పరిపాలనాలో అనుభవం కలిగిన వారు ఇద్దరు వారిలో ఒకటి జనరల్, మరొకటి మహిళ కు,కాగా మైనార్టీ సముదాయానికి చెందిన ఇద్దరు వారిలో ఒకటి జనరల్, మరొకటి మహిళ కు రిజర్వేషన్ చొప్పున మొత్తం నలుగురు కో – ఆప్షన్స్ సభ్యుల ఎంపికకు విడుదల చేసిన షెడ్యూల్లో ఈనెల 15 నుండి 21 వరకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. 21 నుండి 24 వరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ( స్క్రూట్ని )అదే రోజు సాయంత్రం జాబితా ప్రకటన , 27 న, ఉదయం 11:00 గంటలకు ప్రత్యేక మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కో– ఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించబడుతుందని కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను, అవసరమైన ధ్రువపత్రాలతో కలిపి ఈనెల 21 సాయంత్రం ఐదు గంటల లోపు అందజేయాలని కోరారు.




# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి...



**మిర్యాలగూడ, ఏప్రిల్ 15 ( ప్రజాజ్యోతి ):**

విద్యుత్ షాక్ కి గురై బుధవారం వేంకటాద్రి పాలెం గ్రామంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బుట్టి నాగయ్య (41) గ్రామ పరిధిలో ఉన్న సాగర్ కాల్వలో విద్యుత్ తీగల ద్వారా చేపలు పడుతుంటాడు. రోజూ మాదిరిగానే బుధవారం చేపల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి తరలించిన బంధువుల ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆహ్వాన ప్రకటన :

త్రిపురారం, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి గౌరవ సమస్త త్రిపురారం మండలం ప్రజా ప్రతినిధుల గార్లకు మరియు స్వతంత్ర సమరయోధులకు మరియు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులకు మరియు మండల స్థాయి అధికారులకు మరియు మీడియా మిత్రులకు అందరికీ నమస్కారములు విషయం : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక( 99 డేస్ కార్యక్రమ ప్రణాళిక ) భాగంగా మండల సభ నిర్వహణకు ఆహ్వానం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 డేస్ కార్యక్రమ ప్రణాళికలో భాగంగా త్రిపురారం మండలంలో ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో 15 ఏప్రిల్ 2026 మండల సభ నిర్వహించబడును. మండల సభలో ప్రజా సమస్యలు అభిప్రాయాలు గ్రామాభివృద్ధి కార్యక్రమాల మరియు భవిష్యత్ కార్యక్రమం ప్రణాళిక పై చర్చ జరుగును కాబట్టి మీరు ఈ మండల సభకు హాజరై మీ విలువైన మార్గదర్శకాన్ని అందించవలసిందిగా కోరుచున్నాము. మీ సమక్షం మండల ప్రజలకు మరియు అధికారులకు మరింత ప్రోత్సాహకాన్ని ఇస్తుంది కార్యక్రమం వివరాలు తేదీ 16 ఏప్రిల్ 2026 వేదిక మండల ప్రజా పరిషత్ ప్రాంగణం త్రిపురారం మండలం గౌరవప్రదమైన హాజరు కోరుకొనబడుతుంది.

# గుట్టుగా వ్యభిచారం... ఇళ్లలోనే కొనసాగుతున్న దందా..?

- వ్యభిచార ముఠా అరెస్టు.. రిమాండ్..
- పోలీసుల అదుపులో నలుగురు మహిళలు,ఓ వ్యక్తి
- హాలియా పట్టణంలో వ్యభిచారం నిర్వహిస్తున్న విటుల గుట్టు రట్టు

**హాలియ,ఏప్రిల్15(ప్రజా జ్యోతి)**

హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగడిబజార్ ప్రాంతంలో జరుగుతున్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో,ఎస్.ఐ సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీస్ బృందం మంగళవారం సాయంత్రం రైడ్ నిర్వహించినారు.పోలీసులు మంగళవారం,బుధవారం రెండు రోజులు వరుసగా సాయంత్రం వేళల్లో రైడ్ నిర్వహించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.పట్టణంలోని అంగడి బంగారు సమీపం లో ఉన్న ఓ ఫంక్షన్ హాల్ సమీపంలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు ప్రాంతానికి వెళ్లి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్లుగా తెలుస్తోంది.దూర ప్రాంతాల నుండి మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో నలుగురు మహిళలు ఓ వ్యక్తి ఉన్నట్లుగా సమాచారం ఇద్దరు మహిళలు స్థానికులు కావడంతోపాటు మరో మహిళ దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చినట్లుగా తెలుస్తోంది.విటుల కోసం దూర ప్రాంతాల నుంచి మహిళలను తీసుకు వస్తున్నట్లుగా పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం.పట్టణంలో ఇప్పటికే గంజాయి,జూదం లాంటి ఇల్లీగల్ దందాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు.తాజాగా వ్యభిచారం వెలుగులోకి రావడంతో ప్రజలు ఉలిక్కిపడుతున్నారు.రైడ్ సమయంలో ఒక గదిలో ఒక మహిళ ఒక పురుషుడు వ్యభిచారం చేస్తుండగా పట్టుబడగా,మరో గదిలో ఇద్దరు మహిళలు ఉన్నారు.మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకుని విచారణ జరపగా,అక్కడ వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు తెలిసింది.వారు విటులను , మహిళలను పిలిపించి డబ్బులు వసూలు చేసి వాటిని పంచుకుంటూ ఈ అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది.బుధవారం కూడా ఒక మహిళను పిలిపించి,ఒక వ్యక్తి నుండి రూ.1000/– తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్న సమయంలో పోలీస్ బృందం వారిని పట్టుకుంది.ఈ సందర్భంగా వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్లు, రూ.1000/– నగదు స్వాధీనం చేసుకుని పంచాయితీదారుల సమక్షంలో సీజ్ చేయబడింది.ఈ ఘటనపై ఈ మోరల్ ట్రాఫిక్, ప్రివేషన్ యాక్ట్1956 ( పిఐ టిపి) కింద సెక్షన్ 3 (ప్రోతల్ నిర్వహణ), సెక్షన్4(వ్యభిచారం ద్వారా జీవనం),సెక్షన్ 5 (వ్యభిచారం కోసం వ్యక్తులను సమీకరించడం), సెక్షన్ 8 సొల్యూషన్ తో పాటు భారతీయ న్యాయ సంహిత బి ఎం ఎస్ 2023 కింద సెక్షన్ 143 (మానవ అక్రమ రవాణా), సెక్షన్144 (వ్యక్తులను దుర్వినియోగం కోసం వినియోగించడం) సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలలో అవగాహన కల్పించాలి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**99 రోజుల ప్రణాళికలో ఈనెల 13 నుండి 18 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం**

**బైక్ పై వెల్లె ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి**

**ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలలో చనిపోయేవారి సంఖ్య ఎక్కువగా ఉంది**

**రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి**

**ప్రతి ఒక్కరు తప్పకుండా హెల్మెట్ ధరించాలి**

**జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్**

**పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఐజి చౌహన్, సర్వోత్తమ్ రెడ్డి, పున్న కైలాస్ నేత తదితరులు**










**నల్గొండ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రోడ్డు ప్రమాదాలు జరగకుండా పెద్ద ఎత్తున ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 13 నుండి 18 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా పోలీస్, రవాణాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని చెప్పారు. వాహనాలపై వెనుక ఉన్నవారు సైతం హెల్మెట్లు ధరించాలని అన్నారు. పోలీసు అధికారులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జాతీయ రహదారులు, ఇతర రహదారులపై అతివేగంతో వెళ్లే వాహనాలను నియంత్రించేందుకు పెట్రోలింగ్ పెంచాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ రహదారి భద్రతపై దృష్టి సారించాలని, ఈ విషయంపై అందరికీ అవగాహన కల్పిస్తే రహదారి ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. నల్గొండ జిల్లాలో అండర్ పాస్ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని, అలాగే నకిరేకల్ లో స్థలం చూపిస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలలో చనిపోయేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, రోడ్డు ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యేకించి రహదారి భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతున్నదని, పోలీసు, ట్రాన్స్పోర్ట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరానికి 800 మంది హత్యలకు గురై చనిపోతుండగా, రోడ్డు ప్రమాదాలలో 7500 మంది చనిపోతున్నారన్నారు. నల్గొండ జిల్లాలో హత్యల కారణంగా 24 మంది చనిపోతే రోడ్ యాక్సిడెంట్లలో 325 మంది చనిపోతున్నారని, సూర్యాపేట జిల్లాలో హత్యల కారణంగా 25 మంది, రోడ్డు ప్రమాదాలలో 230 మంది గత సంవత్సరం చనిపోయినట్లు ఆయన గణాంకాలు వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో వీటిని తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతిని, అధికారులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని, టు వీలర్ పై వెళ్లేవారు హెల్మెట్ ,ఫోర్ వీలర్ పై వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం వెనక కూర్చున్న వారు సైతం తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. రహదారుల పై చనిపోయిన వారిలో 65% కాలినడకన వెళ్లేవారు, మోటార్ సైకిల్ పై వెళ్లేవారే చనిపోతున్నారని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, హెల్మెట్ ధరించాలని ఎవరు వాహనదారునికి చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ జాతీయ రహదారి నిడివి జిల్లాలో ఎక్కువగా ఉన్నందున రోడ్డు మీద వెళ్లేవారు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారో లేదో అన్న ఆందోళన ఉందని, రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అరైవ్,ఆ లైవ్ గొప్ప కార్యక్రమం అని అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల జిల్లాలోని ప్రజలందరూ చైతన్యవంతం కావాలని, తమ నియోజకవర్గ పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా రోడ్డు భద్రత కార్యక్రమాలు చేపట్టామని, హెల్మెట్ లేని వారు తప్పకుండా హెల్మెట్ కొనుక్కుని ధరించి వాహనాలు నడపాలని, జిల్లాలో రోడ్ సేఫ్టీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉందని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లా యంత్రాంగం, పోలీసులు తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని 2024 సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 390 మంది చనిపోతే, గత సంవత్సరం 347 మంది చనిపోయారని తెలిపారు. రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తదితరులు మాట్లాడారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఐజి చౌహన్, సర్వోత్తమ్ రెడ్డి, పున్న కైలాస్ నేత, మున్సిపల్ చైర్మన్ రజిత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం 2000 మందికి హెల్మెట్లను ఇవ్వాలని నిర్ణయించగా ఇన్చార్జి మంత్రి, డిజిపి ల చేతుల మీదుగా వాటిని అందజేశారు. కార్యక్రమానికి హాజరైన వారందరి చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 40 మంది గ్రామ సర్పంచ్లు తమ గ్రామ పరిధిలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపమని తీర్మానిస్తూ తీసుకున్న నిర్ణయాలను రాతపూర్వకంగా మంత్రికి అందజేశారు. అరేయ్ అలైయు కార్యక్రమంలో భాగంగా సమావేశ ప్రాంగణంలో కంటి చికిత్స శిబిరాన్ని అరైవ్ అలైవు పై ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని మంత్రి సందర్శించారు.



# సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే: బీజేపీ ఎంపీ

**న్యూఢిల్లీ,**

తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు.తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు.జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ ప డ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు.

# పైలెట్ రోహిత్ రెడ్డి మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సంచలనం

**హైదరాబాద్,**

మొయినాబాద్ డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా, ఈ కేసులో కేదార్ అనే వ్యక్తి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఏడాది దుబాయ్‌లో డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగా మరణించిన కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, కేదార్‌కు మధ్య భారీ ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ముఖ్యంగా రోహిత్, రితేష్ బ్యాంక్ ఖాతా నుంచి కేదార్‌కు రూ.25 లక్షలు బదిలీ అయినట్లు పోలీసులు పక్కా ఆధారాలు సేకరించారు. ఈ ఆర్థిక లావాదేవీల గురించి రోహిత్ రెడ్డి, రితేష్‌ని ప్రశ్నించగా ఇద్దరూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, వారు విచారణకు సహకరించడం లేదని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. మరిన్ని విషయాలు రాబట్టడానికి కస్టడీని పొడిగించాల్సిన అవసరం ఉందని పోలీసులు తమ నివేదికలో స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్లగొండ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన నార్కట్ పల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలని, లారీలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా మిల్లుల సామర్థ్యం సరిపోకపోతే అదనపు మిల్లులను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారి సర్టిఫికెట్ ఇచ్చే వరకు లోడింగ్ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. వరి పంట పరిస్థితులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెగుళ్ల గురించి ప్రశ్నించగా, ఒక రైతు పంటపై పురుగుమందులు పిచికారీ చేసినప్పటికీ చివరి దశలో దోమ కాటు కారణంగా నష్టం వాటిల్లిందని వివరించారు. మరో రైతు నాలుగు ఎకరాలు కౌలు తీసుకుని, రెండు ఎకరాలు స్వంతంగా కలిపి మొత్తం ఆరు ఎకరాల్లో వరి సాగు చేశానని తెలిపారు. అనంతరం మండలంలోని జివ్విగూడెం గ్రామంలో ఉన్న శివ సాయి వినాయక రైస్ మిల్లును కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం ,గన్నీ బ్యాగుల నిల్వ గదులు, బియ్యం నాణ్యతను పరిశీలించారు. ఇప్పటివరకు 10 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నామని మిల్ యజమాని రవీందర్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం వేగవంతంగా అన్ లోడ్ చేసుకోవాలని , ప్రతి దశలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. తహసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు, పౌరసరఫరాల డీటీ దీపక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ , మిల్లుయజమాని రవీందర్ రెడ్డి, అనిత రవీందర్ రెడ్డి , రైతులు ఉన్నారు.

